# పెన్ పవర్


## తెలంగాణ రౌండప్

బుధవారం | 31 జూలై 2024 | పేజీలు 8




సర్వే నెం.227 ప్రభుత్వ భూమిలో
సీసీరోడ్డు నిర్మాణానికి 2023 అక్టోబర్ 7
నాటి శిలాఫలకం..ఫైల్‌ఫోటో..

2023 అక్టోబర్ 7న 227 ప్రభుత్వ భూమిలో ఎమ్మెల్యే శంకుస్థాపన.. ఫైల్ ఫోటో..



# కబ్జాదారుల కోసం...!
# ప్రభుత్వ భూముల్లో పంచాయతీరాజ్ రోడ్లు..!

## నేతల మెప్పుకోసం..! అధికారుల కృషి అభినందనీయం..

- ఏఈ అత్యుత్సాహం ప్రదర్శిస్తూ సర్కారు భూముల్లో సీసీ రోడ్డు నిర్మాణాలు..
- 2021లో సర్వే.నెం.120/24లో సి.డి.పి నిధులతో అవసరం లేకున్నా, అక్రమంగా రోడ్డు నిర్మాణం..!
- 227 ప్రభుత్వ స్థలంలో ఎస్.డి.ఎఫ్ నిధులతో 2023 అక్టోబర్ 7న ఎమ్మెల్యే శంకుస్థాపన..!
- 2023 అక్టోబర్ 8న "పెన్ పవర్" దినపత్రికలో వచ్చిన వార్తా కథనంతో నిలిచిపోయిన పనులు..
- మంగళవారం(నిన్న) మళ్ళీ సీసీరోడ్డు పనులు షురూ..! రెవెన్యూ అలసత్వంపై విమర్శలు..
- ఆర్డీవో ఆదేశాలతో దుండిగల్ తహశీల్దార్ పనులు నిలిపి వేసినట్లు సమాచారం..
- ఊసరవెల్లిలా పార్టీలు మార్చే ఓ గల్లీ నాయకుని అత్యుత్సాహంతోనే ఈ సీసీ రోడ్డు వ్యవహారం..!



బహదూర్‌పల్లి 227 ప్రభుత్వ భూమిలో సీసీరోడ్డు పనులు..

-2లో


మాధవ్ పత్తి..
మేడ్చల్ జిల్లా బ్యూరో,

పెన్ పవర్, జూలై 30:

దుండిగల్ గండిమైసమ్మ మండలం బహదూర్‌పల్లి సర్వే నెంబర్ 227 ప్రభుత్వ భూమి(353.35 ఎకరాలు)పై రెవెన్యూ యంత్రాంగం అలసత్వం ప్రదర్శిస్తోంది.. కేవలం రెవెన్యూ అధికారుల సహకారంతో..! నిషేదిత జాబితాలో ఉన్న ప్రభుత్వ భూమిలో సుమారు 200 ఎకరాలకు ధరణీ రిజిస్ట్రేషన్‌లతో రెవెన్యూ యంత్రాంగం పట్టా పాసు పుస్తకాలు జారీచేశారు.. నాలా కన్వర్షన్‌లు చకచకా జరిగి పోయాయి.. ఇక సాయినాథ్ సొసైటీలో హైకోర్టు ఉత్తర్వుల పేరిట..! అధ్యక్షుడు బొడ్డు రవిశంకర్ మేడ్చల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్‌ల తతంగం ప్రారంభించగా..! "పెన్ పవర్ దినపత్రికలో" ఏకదాటిగా రెండు సంవత్సరాలు వరుస కథనాలు ప్రచురించిన విషయం పాఠకులకు విదితమే..! స్పందించిన జిల్లా కలెక్టర్, రెవెన్యూ యంత్రాంగాన్ని ఆదేశించడంతో..! చివరికి 2024 జూన్ 28న కళ్ళు తెరిచారు.. ఓవైపు హైకోర్టులో కౌంటర్ దాఖలు చేసి..! 227 ప్రభుత్వ భూమి 353.35 ఎకరాలు ప్రభుత్వ భూమి అంటూ..! మేడ్చల్ సబ్ రిజిస్ట్రార్‌కు రిజిస్ట్రేషన్‌లు నిలిపివేయాలని..! దుండిగల్ తహశీల్దార్ 7 పేజీల లేఖలో పేర్కొన్నారు.. దీంతో రిజిస్ట్రేషన్‌లు నిలిచిపోయాయి.. కానీ 227 ప్రభుత్వ భూమిని ఏదోరకంగా సొంతం చేసుకోవాలనే కబ్జాదారులకు అధికారుల సహకారం మాత్రం యధాతథంగా కొనసాగుతోంది..

## ధరణి అక్రమాలపై బీఆర్ఎస్ నేతలను
# కాంగ్రెస్ కాపాడుతోందా?



- భూములలో జరిగిన అక్రమాలపై సీబీఐ విచారణ కోరాలని సూచన
- ధరణి సమస్యలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి అభిప్రాయ సేకరణ చేశారని వెల్లడి
- ధరణిపై విచారణ ఎందుకు జరగడం లేదని ప్రశ్న

-4 లో

# మేడ్చల్ జిల్లాలో రెండవ విడత.. రైతు రుణమాఫీ..!

## రైతులను ఆర్థికంగా పటిష్ఠ పరచడమే ప్రభుత్వ లక్ష్యం: మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్..

- మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో పండుగ వాతావరణం..
- రైతు రుణమాఫీతో రైతుల ముఖాల్లో ఆనందం వెల్లివిరుస్తుందన్న కలెక్టర్..
- ప్రభుత్వ రుణ సహాయంతో రాబోయే రబీ, ఖరీఫ్ సీజన్‌లో అధిక దిగుబడిని సాధించాలి..
- వదంతులు నమ్మవద్దు.. ప్రభుత్వం అందించే రుణ మాఫీ అర్హులైన రైతులందరికి అందుతుంది..
- రబీ ఖరీఫ్ పంటలకు అవసరమైన రుణాలు రైతులకు అందించాలని కలెక్టర్ ఆదేశం..

-3 లో



రైతు రుణమాఫీ కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ గౌతమ్..

# కబ్జాదారుల కోసం..!

# ప్రభుత్వ భూముల్లో పంచాయతీరాజ్ రోడ్లు..!






సర్వే నెం.120/24 ప్రభుత్వ స్థలంలో.. 2021లో సిడిపి నిధుల సీసీరోడ్డు నిర్మాణం..













**ఇప్పటికైనా మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్, అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, ఆర్డీవో శ్యామ్‌ప్రకాష్ స్పందించాలి.. పంచాయతీరాజ్ శాఖ అధికారుల నిర్వాకంతో ప్రభుత్వ భూములు కనుమరుగు అయ్యే అవకాశం ఉంది.. భవిష్యత్తు కబ్జాలకు మరియు, ప్రస్తుత కబ్జాలకు ప్రాణం పోస్తున్నారని గమనించాలి..! 2021లో తహశీల్దార్ కార్యాలయం ఎదురుగానే సర్వే నెం.120/24 దొమ్మర పోచంపల్లిలో..! కబ్జాదారులు సవాల్ విసురుతూ..ఓ బీఆర్ఎస్ నేత అండతో సిడిపి నిధులతో సీసీరోడ్డు నిర్మాణం చేపట్టారు.. మూడు సంవత్సరాలు గడిచినా కలెక్టర్‌కు లేఖ పేరుతో చర్యలు శూన్యం.. ఇప్పుడు 227 ప్రభుత్వ భూమిలో "స్పెషల్ డెవలప్‌మెంట్ నిధుల" పేరిట మరో సర్కారు స్థలం కబ్జాకు శ్రీకారం చుట్టారు కబ్జాదారులు.. మరి ఏం చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి..**

-

మొదటి

**పేజి తరువాయి**

ప్రభుత్వ భూముల్లో పంచాయతీరాజ్ రోడ్డు నిర్మాణాలు చేపడుతూ..! సంబంధిత అధికారులే కబ్జాదారులను ప్రోత్సహిస్తున్నారు.. "నియోజకవర్గం అభివృద్ధి నిధులు"..! "స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్" నిధులతో..! నియోజకవర్గంలో ఎంతో అభివృద్ధి చేపట్టాల్సిన ప్రాంతాలు ఉన్నప్పటికీ..! నేతల మెప్పుకోసం ప్రభుత్వ భూములను కబ్జాదారులకు కట్టబెట్టేందుకు పంచాయితీరాజ్ ఏఈ నాగేశ్వరరావు అత్యుత్సాహంతో వ్యవహరిస్తున్నారని సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.. "నియోజకవర్గం డెవలప్‌మెంట్ ఫండ్" పేరుతో..! 2021లోనే ఒకచోట వేయాల్సిన రోడ్డును..! ఏఈ నాగేశ్వరరావు మరోచోట సీసీరోడ్డు నిర్మాణం చేపట్టి భవిష్యత్తు కబ్జాలకు పునాదులు వేశారు..దొమ్మర పోచంపల్లి సర్వే నెంబర్ 120/24 ప్రభుత్వ భూమిని కాజేసేందుకు పక్కా పథకం చేశారు.. పెన్ పవర్ దినపత్రికలో వరుస కథనాలకు రెవెన్యూ అధికారులు స్పందించి సీసీ రోడ్డు పనులు నిలిపివేశారు.. దీంతో రెవెన్యూ అధికారులు రోడ్డుకు అడ్డంగా కందకం తవ్వారు.. సదరు కబ్జాదారులు ప్రముఖ ప్రజాప్రతినిధిని సంప్రదించగా..! నియోజకవర్గం నిధుల పేరుతో ఏఈ నాగేశ్వరరావు రాత్రికి రాత్రే రోడ్డు వేశారు.. పంచాయతీరాజ్ అధికారుల అవగాహనా రాహిత్యంతో.. నిర్జన ప్రదేశంలో సిడిపి నిధుల దుర్వినియోగంపై నేటికీ చర్యలు శూన్యం..

**ప్రకటన**

ఇందు మూలముగా సమస్త ప్రజలకు తెలియచేయునది ఏమనగా శ్రీ సాయినాథ్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటి లి॥ సర్వే నెంబరు 227/1, 228 లో గల ప్లాటు నెంబర్లు 323, 331, 332, 333 మరియు 334 విక్రయించుటకు గాను తేది. 20/06/2021 నాడు జరిగిన GB సమావేశములో తీర్మానము చేయబడినది. అట్టి ప్లాట్లు కొనదలచినవారు సొసైటి ఆఫీసుకు No: 7416051920 తేది. 30/06/21 వరకు నమోదు చేసుకోనగలరు. కోర్టు కేసుకు లోబడి విక్రయము జరపబడును.

**శ్రీ సాయినాథ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటి లి॥**
**(TBC - 344)**
**బహదూర్‌పల్లి**

## రూ.60 లక్షల వ్యయంతో..! ప్రభుత్వ భూమిలో సీసీరోడ్డు పనులు..!

ఇదిలా ఉండగా బహదూర్‌పల్లి సర్వే నెం.227 ప్రభుత్వ భూమిలో రూ.60 లక్షల వ్యయంతో సీసీరోడ్డు నిర్మాణానికి..! "ఎస్.డి.ఎఫ్" (స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్) నిధులతో 2023 అక్టోబర్ 7న సీసీ రోడ్డుకు స్థానిక ఎమ్మెల్యే కే.పి.వివేకానంద శంకుస్థాపన చేశారు.. మరుసటి రోజు అక్టోబర్ 8న "పెన్ పవర్" దినపత్రికలో "బహదూర్‌పల్లి 227లో..! హైకోర్టును ధిక్కరిస్తున్నారా..?" ప్రభుత్వ భూమిలో సీసీరోడ్డుకు శంకుస్థాపన అంటూ వచ్చిన శీర్షికతో.. రెవెన్యూ అధికారులు సీసీరోడ్డు పనులు నిలిపివేశారు.. సుమారు 10 నెలల అనంతరం తాజాగా మంగళవారం మళ్ళీ రోడ్డు పనులు చేపట్టడంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.. 227 ప్రభుత్వ భూమిలో ఒక్కొక్కటిగా అక్రమాలకు పాల్పడుతున్న కబ్జాదారులకు..! పంచాయతీరాజ్ అధికారులు సహకరిస్తూ..! తమ నైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్నారని స్పష్టమవుతుంది..

## ప్రభుత్వ భూమిలో.. పంచాయతీరాజ్ రోడ్లు..

దుండిగల్ మండలంలోని ప్రభుత్వ భూములే లక్ష్యంగా పంచాయతీరాజ్ అధికారులు రోడ్డు నిర్మాణం చేపడుతున్నారని 2021లో దొమ్మర పోచంపల్లి సర్వే నెం.120/24 లో అక్రమ సీసీరోడ్డుతో తేటతెల్లం అయింది.. బహదూర్‌పల్లి సర్వే నెంబర్ 227 ప్రభుత్వ భూమి, ఓవైపు హైకోర్టులో కేసు పెండింగ్‌లో ఉండగానే.. మరోవైపు అక్రమ రిజిస్ట్రేషన్‌ల పరంపర జోరందుకుంది..! ఈ విషయాన్ని "పెన్ పవర్" దినపత్రిక వార్తా కథనాలతో కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళినా..! కౌంటర్ దాఖలు పెండింగ్‌లో పెట్టి, కబ్జాదారుల రిజిస్ట్రేషన్‌ల ప్రక్రియ టార్గెట్ పూర్తి చేశాకనే..!అధికారులు కౌంటర్ దాఖలు చేసినట్లు తెలుస్తోంది..

# మేడ్చల్ జిల్లాలో రెండవ విడత...

# రైతు రుణమాఫీ..!

## రైతులను ఆర్థికంగా పటిష్ఠ పరచడమే ప్రభుత్వ లక్ష్యం: మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్..





## వదంతులు నమ్మవద్దు.. అర్హులైన రైతులకు రుణం అందుతుంది..

మొదటి విడత రైతురుణ మాఫీ జూలై 18న జరిగిన కార్యక్రమంలో లక్షరూపాయల వరకు ఉన్నరుణాలకు గాను చెక్కులను రైతులకు అందజేయడం జరిగిందని కలెక్టరు తెలిపారు.. ఇప్పుడు రెండవ విడతలో రూ. లక్ష నుండి లక్షయాభై వేల వరకు చెక్కులు అందజేయడం జరుగుతుందన్నారు. ఏదేని సాంకేతిక కారణాల వలన మీయొక్క రుణమాఫీ జరగలేదంటే ఆందోళన చెందకుండా గ్రామ, మండల, జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన గ్రివెన్స్ సెల్‌లో మీరు మీ వివరాలు తెలుసుకొని..! రుణమాఫీ కానియెడల మరల దరఖాస్తు చేసుకోవచ్చాన్నారు.. రైతుల రుణం వేర్వేరు ప్రాంతాలలో వివిధ బ్యాంకులలో ఉన్నా సరే రుణాలు మాఫీ అతుందని కలెక్టరు వివరించారు.. రైతులు ఏలాంటి వదంతులు నమ్మవద్దని, ప్రభుత్వం అందించే రుణమాఫీ అర్హులైన రైతులందరికి అందుతుందనే నమ్మకంతోరైతులు ఉండాలన్నారు. రుణమాఫీ జరిగిన రైతులకు వెంటనే రాబోయే రబీ కరీఫ్ పంటలకు అవసరమైన రుణాలను రైతులకు అందించాలని లీడ్ బ్యాంక్ మేనేజరును, బ్యాంకర్లను కలెక్టర్ ఆదేశించారు..

## ఆందోళన చెందవద్దు.. అందరికీ రుణమాఫి..

మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి మాట్లాడుతూఈ ప్రభుత్వం రైతులకు అందించే ఆర్థిక చేయుత ఏంతో ఉపయోగకరమని , రైతులు ఆందోళన చెందకుండా అర్హులైన రైతులందరికి రుణమాఫీ అందుతుందన్నారు.. రుణమాఫీ మొత్తం లోన్ అకౌంట్లలో పడకపోతే కంగారుపడకుండా.. ప్రభుత్వం ఏర్పాటు చేసిన వ్యవసాయ కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవచ్చాన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) రాధికా గుప్తా మాట్లాడుతూ రైతు రుణ మాఫీ పథకంలో లబ్ది పొందిన వారందరికి శుభాకాంక్షలు తెలుపుతూ, రాబోయే మూడవ విడుతలో కూడా మిగిలిన వారికి రుణమాఫీ క్లియర్ అవుతుందని బరోసా కల్పించారు.. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ శివ ప్రసాద్, జిల్లా వ్యవసాయ శాఖాధికారి రేఖా మేరి, మున్సిపల్ చైర్మన్లు, రైతు సంఘం నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.





- మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో పండుగ వాతావరణం..
- రైతు రుణమాఫితో రైతుల ముఖాల్లో ఆనందం వెల్లివిరుస్తుందన్న కలెక్టర్..
- ప్రభుత్వ రుణ సహాయంతో రాబోయే రబీ, ఖరీఫ్ సీజన్‌లో అధిక దిగుబడిని సాధించాలి..
- వదంతులు నమ్మవద్దు.. ప్రభుత్వం అందించే రుణ మాఫీ అర్హులైన రైతులందరికి అందుతుంది..
- రబీ ఖరీఫ్ పంటలకు అవసరమైన రుణాలు రైతులకు అందించాలని కలెక్టర్ ఆదేశం..



రైతు రుణమాఫి కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ గౌతమ్..



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతమ్

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జూలై 30: రైతు రుణమాఫీతో రైతుల ముఖాల్లో ఆనందాన్ని నింపడమే ప్రభుత్వ ఉద్దేశం.. ఈ అవకాశాన్ని రైతు సోదరులు సద్వినియోగం చేసుకొని..! అధిక పంటలు పండించి రాష్ట్రాన్ని, రైతు కుటుంబాలను ఆర్థికంగా పటిష్టపరచడమే రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతమ్ అన్నారు. రైతురుణ మాఫీ రెండవ విడతలో భాగంగా జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన రైతు రుణమాఫీ 2024 నిధుల విడుదల కార్యక్రమానికి కలెక్టర్ గౌతమ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.. కలెక్టర్ రైతులకు చెక్కులు అందజేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..! తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఆరు పథకాలలో భాగమైన రైతు రుణమాఫీ పథకంతో రైతుల ముఖాల్లో ఆనందాన్ని నింపిందని అన్నారు..ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని రాబోయే రబీ, ఖరీఫ్ సీజన్‌లో అధిక పంటలు పండించి రాష్ట్రాన్ని, రైతు కుటుంబాలను ఆర్థికంగా అభివృద్ధి పరచడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని అన్నారు.. రైతు రుణమాఫీ కార్యక్రమం పండుగ వాతావరణాన్ని తలపిస్తుందని కలెక్టరు హర్షం వ్యక్తం చేశారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి..







## ధరణి అక్రమాలపై బీఆర్ఎస్ నేతలను కాంగ్రెస్ కాపాడుతోందా?

హైదరాబాద్ పెన్ పవర్:ధరణి పోర్టల్‌లో జరిగిన అక్రమాలకు సంబంధించి బీఆర్ఎస్ నేతలను కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడుతోందా? అని బీజేపీ శాసన సభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ప్రశ్నించారు. భూములలో జరిగిన అక్రమాలపై సీబీఐ విచారణకు కాంగ్రెస్ ప్రభుత్వం కోరాలని సూచించారు. ధరణి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి అభిప్రాయ సేకరణ చేసినట్లు చెప్పారు. ధరణిపై విచారణ ఎందుకు జరగడం లేదో చెప్పాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఎన్నో హామీలను ఇచ్చిందని, వాటిని అమలు చేయకుంటే ప్రజలు క్షమించరని హెచ్చరించారు

## ఛాంబర్‌కు వెళ్లినంత మాత్రాన పార్టీలో చేరినట్టా:మంత్రి కోమటిరెడ్డి



**హైదరాబాద్ పెన్ పవర్:** కాంగ్రెస్ ఎమ్మెల్యేలు..తిరిగి సొంతగూటికి చేరుతున్నారని వస్తున్న వార్తలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్?రెడ్డి స్పందించారు. చాంబర్ కు వెళ్లినంత మాత్రానా పార్టీలో చేరినట్లా అని ప్రశ్నించారు. కేటీఆర్ కూడా నా చైర్ దగ్గరకు వచ్చి మాట్లాడార్నా. ఆయన కాంగ్రెస్ లో చేరినట్లేనా అని అన్నారు. బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి అలాగే కలిసి ఉంటాడు.. ఆయన ఎక్కడికి వెళ్లడు అని గట్టిగా చెప్పారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.

జగదీష్ రెడ్డి నేను అన్న మాటలకు ఒప్పుకున్నారు.. సీఎంరేవంత్ రెడ్డి ఫారిన్ వెళ్లే నేను ఉన్నాగా చూసుకోవడానికి .. బీఆర్ ఎస్ నేతలకు నేను చాలు అని వార్నింగ్ ఇచ్చారు. త్వరలో ప్రధానిని కలుస్తా.. రాష్ట్ర రహదారుల కోసం నిధులు అడుగుతా అన్నారు. బీఆర్ ఎస్ ఎత్తేసిన అన్ని వ్యవసాయ పనిముట్లను సబ్సిడీ ఇస్తామన్నారు.

ఉప్పల్– నారపల్లి ఫ్లై ఓవర్ కు త్వరలోనే రీ టెండర్ పిలుస్తామన్నారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. వర్షాకాలంలో ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా రోడ్డు మరమ్మత్తు పనులు చేపడతామన్నారు. ఎస్ ఎల్ బీసీ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు.


అసెంబ్లీలో ప్రతి పక్ష పాత చాలా కీలకమైనది.. కేసీఆర్ అసెంబ్లీకి రానప్పుడే ఆ పార్టీపై ఆశలు వదులుకున్నారు. కేసీఆర్ కు ప్రజలమీద ప్రేమ లేదన్నారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు ముగ్గురు కలిసి రేవంత్ రెడ్డిని ఓడించలేకపోయారు అని అన్నారు.

# నా అంతట నేనే అడిగినా ముందుకు రాలేదు: టాలీవుడ్‌పై రేవంత్ రెడ్డి అసంతృప్తి

### గద్దర్ అవార్డులు ఇస్తామని చెబితే టాలీవుడ్ నుంచి స్పందన లేదన్న సీఎం

### గద్దర్ అవార్డుల అంశంపై సినీ పరిశ్రమ మౌనంగా ఉందని వ్యాఖ్య

### సినీ పెద్దల నుంచి ఎలాంటి స్పందన లేకపోవడం బాధాకరమన్న సీఎం





తెలుగు సినిమా పరిశ్రమపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. గద్దర్ అవార్డులపై ప్రభుత్వం చేసిన ప్రతిపాదనలకు తెలుగు పరిశ్రమ నుంచి స్పందన లేకపోవడంపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. మంగళవారం ఓ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి మాట్లాడుతూ... నంది అవార్డులలా తెలంగాణ ప్రభుత్వం గద్దర్ అవార్డులు ఇవ్వాలనుకుంటోందని, కానీ తెలుగు ఇండస్ట్రీ నుంచి దీనిపట్ల స్పందన రాలేదనీ అన్నారు.

'నా అంతట నేను అడిగినా కూడా ఎవరూ ముందుకు రావడం లేద'ని ఆవేదన వ్యక్తం చేశారు. గద్దర్ అవార్డుల అంశంపై సినిమా పరిశ్రమ మౌనంగా ఉంటోందన్నారు. సినీ పెద్దల నుంచి ఎలాంటి స్పందన లేకపోవడం బాధాకరమని వ్యాఖ్యానించారు.

**రేవంత్ రెడ్డి ఏమన్నారంటే?**

'నేను వారికి (టాలీవుడ్) గుర్తు చేయదలుచుకున్నా. గతంలో ఇదే వేదిక నుంచి గద్దర్ గారి జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 9న గద్దర్ అవార్డులు ఇవ్వడానికి సిద్ధంగా ఉందని చెప్పాను. సినీ ప్రముఖులు, బాధ్యత వహిస్తున్నవారు ప్రభుత్వానికి ఏదైనా ప్రతిపాదన తీసుకురావాలని ఈ వేదిక మీది నుంచి విజ్ఞప్తి చేశాను. కానీ ఏ కారణం చేతనో సినీ రంగ ప్రముఖులు ఎవరూ ప్రభుత్వాన్ని సంప్రదించలేదు.

తెలంగాణ ప్రభుత్వం ఒక అడుగు ముందుకేసి... మీ విజ్ఞప్తి కంటే ముందే నేను ఓ ప్రకటన చేశాను. నంది అవార్డులంత గొప్పగా మా ప్రభుత్వం కార్యక్రమాలు చేపడుతుందని చెప్పాను. తెలంగాణ జాతి మేలి రత్నం గద్దర్ పేరున గద్దర్ అవార్డులు ఇస్తామని చెప్పాం. కానీ సినీ ప్రముఖుల నుంచి స్పందన లేదు.

ఇప్పటికైనా సినిమా రంగానికి చెందిన ప్రముఖులు ముందుకు వచ్చి ఈ ప్రతిపాదనను... ఈ కార్యాచరణను ముందుకు తీసుకువెళ్తే... మా ప్రభుత్వం ఆ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళుతుందని తెలియజేస్తున్నాను' అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# బీఆర్ఎస్ నేతలు హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతీసేలా మాట్లాడుతున్నారు: పొన్నం ప్రభాకర్

### ప్రతిపక్ష నాయకులు సూచనలు, సలహాలు ఇవ్వాలని విజ్ఞప్తి

### ఆర్టీసీ కార్మికులంతా తెలంగాణ ఉద్యమకారులేనన్న మంత్రి

### వారిని కాపాడుకునే బాధ్యత తమ ప్రభుత్వానిదేనని స్పష్టీకరణ

శాంతిభద్రతల విషయంలో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీసేలా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శాసన సభలో ఆయన మాట్లాడుతూ... విపక్ష సభ్యులు రన్నింగ్ కామెంట్రీ చేయడం సరికాదన్నారు. ప్రతిపక్ష నాయకులు అమూల్యమైన సూచనలు, సలహాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.కాంగ్రెస్ పార్టీ 70వ దశకంలోనే నవోదయ పాఠశాలలు, గురుకులాలను ప్రారంభించిందని తెలిపారు. వాటిల్లో చదివిన వారు చాలామంది ఉన్నతస్థాయిలో ఉన్నారని పేర్కొన్నారు.జీవచ్ఛవంలా ఉన్న ఆర్టీసీని తాము ముందుకు తీసుకు వెళుతున్నామన్నారు. ఆర్టీసీ చక్రం నడవదని గతంలో చెప్పిన బీఆర్ఎస్ ఇప్పుడు అదే సంస్థపై మొసలి కన్నీరు కారుస్తోందని విమర్శించారు. ఆర్టీసీ కార్మికులంతా తెలంగాణ ఉద్యమకారులే అన్నారు. వారిని కాపాడుకునే బాధ్యత తమ ప్రభుత్వానిదే అన్నారు.



# వయనాడ్ విషాదం... 600 మంది వలస కార్మికుల ఆచూకీ గల్లంతు

- ముండక్కైలోని కాఫీ, తేయాకు తోటలలో పని కోసం వచ్చిన కార్మికులు
- అసోం, పశ్చిమ బెంగాల్ నుంచి కుటుంబాలతో వచ్చిన కార్మికులు
- వీరు నివాసం ఉంటున్న ప్రాంతంలోనే విరిగిపడిన కొండచరియలు



**హైదరాబాద్ పెన్ పవర్:**కేరళలోని వయనాడ్ జిల్లాలో 600 మంది వరకు వలస కార్మికుల ఆచూకీ గల్లంతైంది. ఇక్కడ కొండచరియలు విరిగిపడి చాలామంది ప్రాణాలు కోల్పోయారు. అయితే ముండక్కై ప్రాంతంలోని తేయాకు, కాఫీ తోటలలో పని చేసేందుకు పశ్చిమ బెంగాల్, అసోం రాష్ట్రాల నుంచి వచ్చిన వందలాది మంది కార్మికులు కనిపించకుండా పోయారు. స్థానికంగా మొబైల్ ఫోన్ నెట్ వర్క్ కూడా పని చేయడం లేదు. ముండక్కై ప్రాంతంలోని హారిసన్ మలయాళీ ప్లాంటేషన్ లిమిటెడ్‌లో పని చేసేందుకు వీరంతా వచ్చారు. వీరు ముండక్కైలోనే ఉంటున్నారు. మలయాళీ ప్లాంటేషన్ లిమిటెడ్ కంపెనీ జనరల్ మేనేజర్ బెనిల్ జోన్స్ మాట్లాడుతూ... తమ తోటల్లో పని చేయడానికి వచ్చిన కార్మికులను ఇప్పటి వరకు సంప్రదించలేకపోయామన్నారు. ఇక్కడ మొబైల్ నెట్ వర్క్ కూడా పని చేయడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇక్కడి నాలుగు వీధుల్లో అసోం, బెంగాల్ నుంచి వచ్చిన 65 కుటుంబాలవారు నివాసం ఉంటున్నట్లు స్థానికులు చెబుతున్నారు. ఇదే ప్రాంతంలో కొండచరియలు విరిగిపడ్డాయి. మొత్తం ఇళ్లు ధ్వంసమైనట్లుగా చెబుతున్నారు.

**రెండు రోజులపాటు సంతాపదినాలు**

వాయనాడ్ తీవ్ర విషాదం నేపథ్యంలో మంగళవారం, బుధవారం సంతాప దినాలుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. కొండచరియలు విరిగిపడిన ఘటనలో ఇప్పటి వరకు 70 మందికి పైగా మృతి చెందారు. ఈ నేపథ్యంలో రెండు రోజులు సంతాప దినాలు ప్రకటించినట్లు అధికారులు తెలిపారు.

**నదిలో తేలియాడిన మృతదేహాలు**

మలప్పురం చలియార్ నదిలో చాలా మృతదేహాలు తేలియాడుతున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. కొండచరియలు విరిగినపడిన స్థలానికి కొన్ని కిలో మీటర్ల దూరంలో 11 మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. వీటిలో చాలా వాటికి శరీర భాగాల్లేవు. మూడేళ్ల పాప మృతదేహం కొట్టుకు వచ్చింది. ఇది అక్కడి వారిని అందరినీ కలచివేసింది.

**80 మృతదేహాలను స్వాధీనం చేసుకున్నాం**

ఆర్మీ సహాయక చర్యలు కొనసాగుతున్నాయని, ఇప్పటి వరకు 80 మృతదేహాలను స్వాధీనం చేసుకున్నామని కేరళ చీఫ్ సెక్రటరీ వి వేణు తెలిపారు. ఈ ఘటనలో 116 మంది వరకు గాయపడ్డారని, వారికి ఆసుపత్రులలో చికిత్స అందిస్తున్నామని అధికారులు తెలిపారు. కేరళకు తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ రూ.5 కోట్ల ఆర్థిక సాయాన్ని ప్రకటించారు.

# కార్పొరేట్ కంపెనీలు రూ.14 లక్షల కోట్లను బ్యాంకులకు ఎగ్గొట్టాయి

- కాంగ్రెస్ పార్టీకి రైతు ప్రయోజనాలే ముఖ్యమన్న రేవంత్ రెడ్డి
- తెచ్చిన అప్పులు తీర్చలేక రైతులు ఇబ్బంది పడుతున్నారని వ్యాఖ్య
- ఏ రైతూ ఆర్థిక సంక్షోభంలో కూరుకోకూడదనేది తమ విధానమన్న సీఎం



**హైదరాబాద్ పెన్ పవర్:**కార్పొరేట్ సంస్థల అధిపతులు బ్యాంకులను మోసం చేస్తున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం రెండో విడత రుణమాఫీ నిధులను విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీకి రైతు ప్రయోజనాలే ముఖ్యమన్నారు. అందుకే రుణమాఫీ చేశామన్నారు. కార్పొరేట్ కంపెనీలు రూ.14 లక్షల కోట్లను బ్యాంకులకు ఎగ్గొట్టాయని, అదే సమయంలో తెచ్చిన అప్పులు తీర్చలేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఏ రైతు కూడా ఆర్థిక సంక్షోభంలో కూరుకోకూడదనేది తమ విధానం అన్నారు. గతంలో ఎంతోమంది రైతులు పురుగుల మందు తాగి ఆత్మహత్య ద
చేసుకున్న సందర్భాలు ఉన్నాయన్నారు. రాష్ట్రంలోని రైతులందరి ఇళ్లలో ఈరోజు పండుగ రోజు అన్నారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు తాము మూడు విడతలుగా రుణమాఫీ చేస్తున్నామన్నారు.

# అక్కడ తన్నుకుంటుంటే.. సంబరంగా రీల్ చేసింది..

**హిమాచల్ ప్రదేశ్ లో ఓ బిజీ రోడ్డుపై ఘటన**

**కొట్టుకుంటున్న వారిని ఆపకుండా సంబరంగా రీల్ చేయడమేంటంటూ నెటిజన్ల ఫైర్**

**సోషల్ మీడియాలో నైతిక విలువలే లేకుండా పోయాయని మండిపాటు**



**హైదరాబాద్ పెన్ పవర్:**అది హిమాచల్ ప్రదేశ్ లోని ఓ బిజీ రోడ్డు. నలుగురు యువతీ యువకులు రోడ్డుపైనే కొట్టుకుంటున్నారు. జుట్లు పట్టుకుని లాక్కుంటున్నారు. ఇదంతా చూసి వారిని ఆపే ప్రయత్నం చేయకుండా.. ఓ అమ్మాయి రీల్ చేయడం మొదలుపెట్టింది. కొట్టుకుంటున్నవారిని బ్యాక్ గ్రౌండ్ లో చూపుతూ.. సంబరంగా, నవ్వుతూ రీల్ చేసి ఇన్ స్టాగ్రామ్ లో పెట్టింది. కొందరు ఈ వీడియోను 'ఎక్స్'లో పోస్ట్ చేయడంతో వైరల్ గా మారింది. ఆ రీల్ చేసిన యువతి తీరుపై నెటిజన్ల నుంచి తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. "రెండు మూడేళ్లుగా సిమ్లా లోయ ప్రాంతం రీల్ మేకర్లకు అడ్డాగా మారింది. ఎన్నో పనికిరాని, పిచ్చిపిచ్చి వీడియోలు చేస్తున్నారు. అలా ఓ అమ్మాయి చేసిన వీడియో ఇది. ఇలాంటి వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలి" అని 'ఎక్స్'లో పోస్ట్ చేసిన వ్యక్తి పేర్కొన్నారు. సోషల్ మీడియాలో ఫేమస్ కావాలన్న ఉద్దేశంతో, లైకుల కోసం కొందరు ఎంతకైనా తెగిస్తున్న పరిస్థితి నెలకొందని నెటిజన్లు మండిపడుతున్నారు.

# ఒలింపిక్స్‌లో భారత్‌కు రెండో పతకం... మను బాకర్ సరికొత్త రికార్డ్

**ఎయిర్ పిస్టల్ మిక్స్డ్ విభాగంలో కాంస్యం**

**దక్షిణ కొరియాతో పోటీ పడి నెగ్గిన మనుబాకర్, సరబ్ జ్యోత్**

**ఒకే ఒలింపిక్స్‌లో రెండు పతకాలతో మనుబాకర్ రికార్డ్**



**హైదరాబాద్ పెన్ పవర్:**ప్యారిస్ ఒలింపిక్స్‌లో భారత్ ఖాతాలో రెండో పతకం చేరింది. 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్డ్ విభాగంలో మను బాకర్, సరబ్ జ్యోత్ సింగ్ జోడీ కాంస్యాన్ని సాధించారు. దక్షిణ కొరియాతో పోటీ పడి కాంస్య పతకాన్ని గెలుచుకున్నారు. మను బాకర్ జోడి 16 పాయింట్లు సాధించగా, దక్షిణ కొరియా జోడి 10 పాయింట్లు మాత్రమే సాధించారు.ఒకే ఒలింపిక్స్‌లో రెండు పతకాలను సాధించి మనుబాకర్ రికార్డ్ సృష్టించారు. స్వతంత్ర భారతంలో ఒకే ఒలింపిక్స్‌లో రెండు పతకాలు గెలిచిన మొదటి క్రీడాకారిణి మనుబాకర్. ఇంతకుముందు 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మహిళల విభాగంలో కాంస్య పతకాన్ని గెలుచుకున్నారు. ఇప్పుడు మిక్స్డ్ ఈవెంట్‌లోనూ పతకం సాధించారు.

# రైతు రుణమాఫీతో నా జన్మ ధన్యమైంది




**హైదరాబాద్ పెన్ పవర్:** రైతు రుణమాఫీతో జన్మ ధన్యమైందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. ఇవాళ రెండోవిడతలో భాగంగా లక్షన్నర వరకు రుణాలను మాఫీ చేశారు రేవంత్ రెడ్డి. 6లక్షల 40 వేల మంది రైతుల ఖాతాల్లోకి 6190 కోట్ల నిధులను జమ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి..కాంగ్రెస్ మాట ఇస్తే నిలబెట్టుకుంటుందన్నారు.తమది ప్రజా ప్రభుత్వమని చెప్పారు. సోనియా, రాహుల్ ఇచ్చిన మాట ప్రకారం రైతులకు 2 లక్షల రుణమాఫీ చేస్తున్నామన్నారు.

మొదటి విడతలో 11లక్షల 34 వేల 412 మంది రైతుల ఖతాల్లో 6 వేల కోట్లు రుణమాఫీ చేశారు. ఇవాళ రెండో విడతలో 6లక్షల40 వేల 823 మంది రైతుల ఖాతాల్లో 6 వేల 90 కోట్లు జమ అయ్యాయి. మొత్తం రెండు విడతల్లో కలిసి 17లక్షల 75 వేల235 మంది రైతులకు లబ్ధి చేకూరింది. రెండు విడతల్లో 12 వేల 224 కోట్లు జమ చేశారు.

**సీఎం రేవంత్ రెడ్డి కామెంట్స్**

- సోనియా, రాహుల్ ఇచ్చిన మాట ప్రకారం రైతులకు 2 లక్షల రుణమాఫీ
- వ్యవసాయం దండుగ కాదు..వ్యవసాయం పండుగ అని నిరూపిస్తున్నాం
- రెండో విడత రుణమాఫీ చేస్తున్నాం
- రుణమాఫీతో రైతులంతా సంబరం చేసుకుంటున్నారు
- ఎమ్మెల్యే పార్టీలకు అతీతంగా పాల్గొనడం సంతోషకరం
- రాజకీయ ప్రయోజనం కాదు రైతు ప్రయోజనం అని పాల్గొన్నారు
- కార్యక్రమంలో బీజేపీ ఎమ్మెల్యేలు పాల్గొనడం సంతోషకరం
- రుణమాఫీ చేయడంతో నా జన్మ ధన్యమైంది
- వ్యాపారంలో నష్టమొచ్చిందని చెప్పి దేశం వదిలి పారిపోతున్నారు
- కానీ రైతు మాత్రం తీసుకున్న అప్పు మాత్రం కట్టకుండా వదిలి పెట్టడు
- క్రాప్ లోన్ తీసుకొచ్చి పంటకు పెట్టుబడి పెడితే.. పండించిన పంటకు గిట్టుబాటు రాకున్నా అప్పు చెల్లిస్తాడు
- రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారు
- రైతులు ఆర్థిక సంక్షోభంలో కురుకుపోవద్దని రైతు రుణమాఫీ హామీ ఇచ్చాం.. చేస్తున్నాం
- మేము హామీ ఇచ్చినప్పుడు అప్పటి సర్కార్ పెద్దలు నవ్వుకున్నారు
- ధనిక రాష్ట్రంలో కూడా రైతులకు న్యాయం జరగలేదు
- నిధులున్నా గత బీఆర్ఎస్ సర్కార్ రైతులకు న్యాయం చేయలేదు
- పదేళ్లలో 25 వేల కోట్లను మాఫీ చేయలేకపోయారు
- కాంగ్రెస్ మాటిస్తే నిలబెట్టుకుంటుంది ఇది మా పాలన చిత్తశుద్ధి
- కావాలనే కొందరు మా ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారు
- రైతు ఎంత నష్టం వచ్చినా వ్యవయసాయాన్ని వదలడం లేదు
- రైతుల మేలు కోసం వరంగల్ రైతు డిక్లరేషన్
- ఆహారభద్రత చట్టాన్ని తెచ్చింది కాంగ్రెస్..ఉచిత కరెంట్ ఇచ్చింది కాంగ్రెస్
- పంటల బీమాను తీసుకొచ్చింది కాంగ్రెస్
- మా చిత్తశుద్ధిని ఎవ్వరూ శంకించాల్సిన అవసరంలేదు
- కాంగ్రెస్ ఎప్పుడూ రైతు పక్షమే
- తుక్కుగూడలో ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలు కోసం కృషి చేస్తాం
- ఓట్ల కోసమే ఎన్నికల కోసమో రుణమాఫీ చేయడం లేదు
- దేశ చరిత్రలోనే ఫస్ట్ టైం 2 లక్షల ఒకే సారి రుణమాఫీ చేశాం
- ఇది మా ప్రభుత్వ చరిత్ర
- గత సీఎం చేసిన అప్పులకు మేం వడ్డీలు కడ్తున్నాం
- ఆరు నెలల్లో 26 వేల కోట్ల అప్పులు కట్టినం

**భట్టి విక్రమార్క కామెంట్స్**

- రెండో విడత రైతు రుణమాఫీ సంతోషాన్ని ఇచ్చింది
- మాది రైతు ప్రభుత్వం
- రుణమాఫీతో రైతులకు రుణ విముక్తి
- కాంగ్రెస్ మాట ఇస్తే నిలబెట్టుకుంటుంది
- ఇప్పటి వరకు రెండు విడతల్లో 12 వేల 224 కోట్ల రుణమాఫీ
- వరంగల్ సభలో మాట ఇచ్చాం..నిలబెట్టుకున్నాం
- గత ప్రభుత్వం లక్ష కూడా రుణమాఫీ చేయలేకపోయింది
- 2 లక్షల రుణమాఫీ అంటే సాధ్యం కాదన్నారు.
- ప్రభుత్వానికి ఇది సంతోషకరమైన రోజు
- గత సర్కార్ రైతుల్ని పట్టించుకోలేదు
- రుణమాఫీయే కాదు రైతు భీమా కూడా అమలు చేస్తాం
- ఆగస్టు 15 లోపు 2 లక్షల లోపు రుణమాఫీ చేస్తాం
- ప్రతీ క్షణం ఈ ప్రభుత్వం రైతుల మేలు కోసం పరితపిస్తోంది

# ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ పై విచారణ వాయిదా వేసిన హైకోర్టు...



**హైదరాబాద్ పెన్ పవర్:**పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ పై మంగళవారం ( జూలై 30, 2024) తెలంగాణ హైకోర్టు విచారణ చేప్టటింది. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి , భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావులపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ నేతలు పిటిషన్ వేశారు.వాదోపవాదాలు విన్న హైకోర్టు .. తదుపరి విచారణను గురువారానికి ( ఆగస్టు 1, 2024కు ) వాయిదా వేసింది.

ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేసే విధంగా స్పీకర్ కు ఆదేశాలు ఇవ్వాలని కోరారు పిటిషనర్ తరపు న్యాయవాది గండ్ర మోహన్ రావు.స్పీకర్ కు ఫిర్యాదు చేసిన ముగ్గురు ఎమ్మెల్యేలపై ఏలాంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు గండ్ర. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన పలు తీర్పులను ప్రస్తావించగా.. తదుపరి విచారణ ఆగస్టు 1 కి వాయిదా వేసింది హైకోర్టు.

# బీసీల కోసం అవసరం అయితే ఎమ్మెల్సీ పదవి వదిలేస్తా: తీన్మార్ మల్లన్న



**హైదరాబాద్ పెన్ పవర్:**హైదరాబాద్?లోని తాజ్?కృష్ణలో కుల జన గణన, స్థానిక సంస్థలలో రిజర్వేషన్ పెంపుపై సదస్సు తెలంగాణ బీసీ మేధావుల ఫోరం సదస్సు నిర్వహించింది. ఈ సదస్సులో మాజీ స్పీకర్ మధుసూధన చారి, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, సామల వేణు, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, బండ ప్రకాష్, వివిధ బీసీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ స్పీకర్ మధుసూదనా చారి మాట్లాడుతూ.. దేశాన్ని శాసిస్తుంది డబ్బు, రాజ్యాధికారం మాత్రమే అని చెప్పారు. భారత్?లో బీసీలు 90% ఉన్నారని కానీ రాజ్యాధికారంలో మనం ఎక్కడ ఉన్నామో ఆలోచించాలని వ్యాఖ్యానించారు. మనకు రావాల్సిన వాటా రావట్లేదని, ఎన్నో ఉద్యమాల్లో బీసీలు ముందున్నారని చెప్పారు. ఇప్పుడు మన కోసం మనం పోరాటం చేయాల్సిన అవసరం ఏర్పడిందని, అందరం ఒక్కతాటిపై కలిసి పోరాడి, ప్రభుత్వాలపై ఒత్తిడి తేవాలని ఆయన పిలుపునిచ్చారు.

ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ.. తాను ఎమ్మెల్సీగా గెలిచానంటే దానికి కారణం బీసీలు పెట్టిన భిక్షనే అని వ్యాఖ్యానించారు. పార్టీల పరంగా విభేదాలు ఉన్నా.. బీసీల కోసం అందరం ఒక్కతాటిపై నిల్చుంటామని స్పష్టం చేశారు. అవసరం అయితే ఎమ్మెల్సీ పదవిని వదిలేస్తానని తీన్మార్ మల్లన్న కీలక ప్రకటన చేశారు. తనకు మంత్రి పదవి ఇచ్చినా తీసుకోనని, బీసీలే తనకు ముఖ్యం అని ఆయన చెప్పారు. బీసీల కులగణనకి జానారెడ్డి లాంటి వాళ్ళు అడ్డుపడుతున్నారని, బీసీల ఓట్లు కావాలి కానీ బీసీలకు పదవులొద్దనే వైఖరితో ఉంటున్నారని ఆరోపించారు. కుల గణన చేసిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని, ఇది రాహుల్ గాంధీ మాట అని తెలిపారు. ఇది జరగకుంటే అగ్నిగుండం సృష్టిస్తామని తీన్మార్ మల్లన్న హెచ్చరించారు.

బీసీలలో ఐక్యత రావాలని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అభిప్రాయపడ్డారు. కుల గణన పెట్టిన తర్వాతే స్థానిక సంస్థలకి ఎన్నికలు పెట్టాలని, కులగణన మన ఒక్క రాష్ట్రంలోనే కాదని, దేశమంతా జరగాలని డిమాండ్ చేశారు. భారత్?లో మూడువేలకు పైగా బీసీ కులాలు ఉన్నాయని, అన్ని కులాలు ఏకం అవ్వాల్సిన అవసరం ఉందని శ్రీనివాస్ గౌడ్ చెప్పారు. 75 ఏళ్ల తర్వాత రాజకీయ పార్టీలకు బీసీలు గుర్తుకొచ్చారని, ఇప్పుడు బీసీల గురించి మాట్లాడుతున్న వాళ్ళందరూ.. ఒకప్పుడు బీసీలను వ్యతిరేకించిన వాళ్ళేనని బండ ప్రకాశ్ విమర్శించారు. యూనివర్సిటీలలో, బ్యాంకింగ్ సెక్టార్ వంటి రంగాల్లో రిజర్వేషన్ సరిగ్గా అమలు అవ్వట్లేదని, కుల గణన లేకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకూడదని చెప్పారు. కుల గణన అనేది నాన్ పొలిటికల్ గానే ముందుకు వెళ్లాలని కోరుతున్నానని, జాతీయ స్థాయి సదస్సుని హైదరాబాద్?లో నిర్వహించాలని బండ ప్రకాశ్ సూచించారు.

# రెండో విడత పంటరుణాల మాఫీ నిధుల విడుదల...
# లబ్ధిదారుల్లో చివరి స్థానంలో హైదరాబాద్

## లక్షన్నర లోపు రుణాల మాఫీకి నిధుల విడుదల

## 6.4 లక్షల మంది రైతులకు రూ. 6,190 కోట్లు జమ

## అసెంబ్లీ ప్రాంగణంలో నిధులు విడుదల చేసిన సీఎం



**హైదరాబాద్ పెన్ పవర్:** రెండో విడత పంట రుణాల మాఫీ నిధులు మంగళవారం విడుదలయ్యాయి. మొదటి దఫాలో రూ.1 లక్ష లోపు రుణాలు మాఫీ చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం, ఈసారి రూ.లక్షన్నర లోపు ఉన్న రుణాలను మాఫీ చేసింది. ఈ నిధులను సీఎం రేవంత్ రెడ్డి మంగళవారం అసెంబ్లీ ప్రాంగణంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రితో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు పాల్గొన్నారు. లక్ష నుంచి లక్షన్నర రూపాయల లోపు రుణాలను ఇప్పుడు మాఫీ చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. రెండో విడతలో 6.4 లక్షల మంది రైతులకు రూ. 6,190 కోట్లు జమ చేసినట్లు తెలిపింది. తొలి విడతలో 11.34 లక్షల మంది రైతులకు రూ.6,035 కోట్లు జమ చేశారు. రుణమాఫీ ద్వారా ఇప్పటి వరకు 17.75 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరినట్లు ప్రభుత్వం పేర్కొంది. రెండు దశల్లో కలిపి రైతుల ఖాతాల్లో రూ. 12,225 కోట్లను జమ చేసినట్లు ప్రభుత్వం తెలిపింది.

రెండు విడతల్లో కలిసి అత్యధికంగా నల్గొండ జిల్లాలోని 1,37,430 మంది రైతులకు రూ.984.34 కోట్లు విడుదల చేశారు. ఆ తర్వాత స్థానంలో 80,395 మంది రైతులకు లబ్ధి చేకూరడం ద్వారా నాగర్ కర్నూల్ రెండో స్థానంలో ఉంది. ఈ జిల్లాకు రూ.583.87 కోట్లు విడుదల చేశారు. సంగారెడ్డి జిల్లాలో 77,951 మంది లబ్ధి పొందారు. ఈ జిల్లాకు రూ. 563.99 కోట్ల నిధులు విడుదలయ్యాయి. చివరి మూడు స్థానాల్లో ములుగు (17,788 మంది రైతులకు రూ. 130.94 కోట్లు), మేడ్చల్ మల్కాజ్‌గిరి (2,799 మంది రైతులకు రూ.15.56 కోట్లు), హైదరాబాద్ ఉన్నాయి. హైదరాబాద్‌లో మొదటి విడతలో ముగ్గురు, రెండో విడతలో నలుగురు రైతులకు లబ్ధి చేకూరింది.

# జిరాఫీ అంటేనే పొడుగు మెడ..
# కానీ పాపం మెలితిరిగిపోయింది!

## మెడ విరగడం గానీ, ఏదైనా వ్యాధిగానీ కారణం కావొచ్చంటున్న జంతు శాస్త్రవేత్తలు

## దక్షిణాఫ్రికాలోని క్రూగర్ నేషనల్ పార్క్ లో కనిపించిన జిరాఫీ

## పాపం అంటూ సానుభూతి చూపుతున్న నెటిజన్లు



**హైదరాబాద్ పెన్ పవర్:**మామూలుగా ఎవరికైనా మెడ పొడవుగా ఉంటే.. జిరాఫీలా ఉన్నారని అంటుంటాం. మనకు తెలిసిన జీవుల్లో ఇలా విభిన్నంగా చాలా పొడవైన మెడ ఉన్న జీవులు జిరాఫీలు మాత్రమే. అలాంటి ఓ జిరాఫీకి కష్టమొచ్చింది. దాని ప్రత్యేకతకు, అది ఆహారం సులువుగా తీసుకోవడానికి వీలు కల్పించే మెడ మెలితిరిగిపోయింది.

**ఫేస్ బుక్ లో పెట్టడంతో..**

ప్రముఖ ట్రావెల్ బ్లాగర్ లిన్ స్కాట్ ఫేస్ బుక్ లో ఇటీవల ఈ జిరాఫీ ఫొటోను పెట్టడంతో అది వైరల్ గా మారింది. మెడ బాగా వంగి, మెలితిరిగిపోయి ఉన్నా కూడా జిరాఫీ నిలబడే ఉంది. అయితే కాస్త మెల్లగా కదులుతోందని లిన్ స్కాట్ పేర్కొన్నారు. దీనిపై జంతు వైద్యులు, నెటిజన్ల నుంచి బాగా స్పందన వస్తోంది.

'ఆ జిరాఫీ మెడ ప్రమాదం వల్లగానీ, ఏదైనా వ్యాధి వల్లగానీ మెలితిరిగిపోయి ఉంటుంది. అయితే ఎముక విరిగిందా? లేదా? అన్నది సందేహామే. ఎందుకంటే అది ఇంకా తలను నిలబెట్టే ఉంది' అని సారా ఫెర్గ్యూసన్ అనే వెటర్నరీ వైద్యురాలు పేర్కొన్నారు.

ఇక చాలా మంది నెటిజన్లు పాపం జిరాఫీ అంటూ సానుభూతి వ్యక్తం చేస్తున్నారు.

## నార్సింగిలో మరోసారి ఇంట్లోకి దూసుకెళ్లిన బులెట్..




**హైదరాబాద్ పెన్ పవర్:**నార్సింగిలో మరోసారి బులెట్ ఇంట్లోకి దూసుకెళ్ళింది. రెండువారాల కింద జరిగిన ఘటన మరువక ముందే మరోసారి అదే సీన్ రిపీట్ అయ్యింది. నార్సింగీ మున్సిపాలిటీ పరిధిలోని గంధంగూడ లో చోటు చేసుకుంది ఈ ఘటన. ఆర్మీ జవాన్లు ఫైరింగ్ చేస్తుండగా మిస్ ఫైర్ అయ్యి బులెట్ ఓ ఇంట్లోకి దూసుకెళ్లింది. ఓ ఇంట్లోకి ఉన్న మహిళ కాలులోకి బులెట్ దూసుకెళ్లింది. బులెట్ కలలోకి దూసుకెళ్లడంతో మహిళ అక్కడిక్కడే కుప్పకూలింది.మహిళను హుటాహుటిన ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని విచారణ చేస్తున్నారు. ఆర్మీ ఫయరింగ్ రేంజ్ లో జవాన్లు ఫయరింగ్ చేస్తుండగా ఘటన చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది.కాగా,ఈ నెల లోనే ఇలా జరగటం ఇది రెండవసారి.

రెండువారాల కిందట కూడా నార్సింగిలోని భైరాగిగుడలోని ఓ అపార్ట్మెంట్లోకి దూసుకెళ్లింది బులెట్. ఆర్మీ ఫయరింగ్ రేంజ్ లో ఫయరింగ్ ప్రాక్టీస్ చేస్తున్న క్రమంలో ఓ బుల్లెట్ మిస్ ఫయర్ అయ్యి అపార్ట్ మెంట్ ఐదవ అంతస్తులోకి దూసుకెళ్లింది బులెట్. అయితే, ఈ ఘటనలో బులెట్ ఎవ్వరికీ తగలేకపోవటంతో ప్రమాదం తప్పింది.

## ఫుట్‌బోర్డునుంచి బస్సులోకి రమ్మనందుకు..కండక్టర్ పై స్టూడెంట్స్ దాడి





**హైదరాబాద్ పెన్ పవర్:**నగంలోని పంజాగుట్టలో ఆర్టీసీ బస్సు కండక్టర్ పై దాడి చేశారు కొందరు విద్యార్థులు..ఫుట్ బోర్డు నుంచి బస్సులోకి రమ్మన్నందుకు.. మమ్మల్నే ఆర్డర్ వేస్తావా అంటూ కండక్టర్ ను చితకబాదారు. ముక్కుపై దాడి చేయడంలో కండక్టర్ విలవిలలాడుతూ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వివరాల్లోకి వెళితే..

మెహదీపట్నం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు జగద్గిరిగుట్ట నుంచి మెహదీపట్నం వైపు వెళ్తుండగా ఘటన చోటు చేసుకుంది. ఎస్ ఆర్ నగర్ వద్ద బస్సు ఎక్కిన విద్యార్థులు అమీర్ పేట్ దాటి పంజాగుట్ట వచ్చిందాక కూడా ఫుట్ బోర్డు ప్రయాణం చేస్తుండటంతో బస్సులోకి రావాలని కండక్టర్ విద్యార్థులను కోరాడు.దీంతో ఆగ్రహించిన విద్యార్థులు కండక్టర్ పై దాడి చేసి పారిపోయారు. ముక్కుపై పిడిగుద్దులతో విరుచుకుపడ్డారు. దీంతో కండక్టర్ విలవిలలాడుతూ పంజాగుట్ట పోలీసులను ఆశ్రయించాడు. కండక్టర్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు..దాడి చేసిన విద్యార్థులను గుర్తించే పనిలో పడ్డారు.

# గుడ్ న్యూస్.. వాట్సాప్‌లో కొత్త ఫీచర్..
# ఆన్‌లైన్ స్టేటస్ దాచవచ్చు

**హైదరాబాద్ పెన్ పవర్:**వాట్సాప్..ఈ యాప్ లేకుండా ఏ స్మార్ట్ ఫోన్ లేదంటే ఆశ్చర్యమేమీ లేదు. ఎందుకు స్మార్ట్ ఫోన్ ఉన్న ప్రతి ఒక్క వినియోగదారుడు వాట్సాప్ ను వినియోగిస్తున్నాడు. వాట్సాప్ యాప్ ద్వారా ఫోటోలు, వీడియోలు, డాక్యుమెంట్లు వంటి వాటిని స్నేహితులు, బంధువులు, సంస్థలు, ఆఫీసులు ఇలా ప్రపంచంలో ఎక్కడికైనా ఎవరికైనా పంపించుకోవచ్చు. ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల కొద్దీ యూజర్లు ఉన్న ఈ యాప్.. వారి భద్రత, కన్వీనియెన్స్ కోసం ఎప్పటికప్పుడు కొత్త కొత్త ఫీచర్లు, యాప్ లో మార్పులు,చేర్పులు చేస్తూనే..ఇటీవల కాలంలో ప్రైవేసీ బేస్డ్ ఫీచర్లను అందుబాటులోకి తెచ్చింది. ప్రైవేట్ చాట్ యాప్ లాక్ వంటి ఫీచర్లు తీసుకొచ్చింది. తాజాగా ఆన్ లైన్ స్టేటస్ ను హైడింగ్ ఫీచర్ ను అందుబాటులోకి తెస్తుంది. ఈ ఫీచర్ కు సంబంధించిన పూర్తి వివరాలను ఈ ఆర్టికల్?లో తెలుసుకుందాం.. ఎవరైనా ఆన్‌లైన్‌లో ఉన్నప్పుడు వారి వాట్సాప్ చాట్‌ను చివరిసారిగా ఎప్పుడు తనిఖీ చేసారు..వారు ఎప్పుడు టైప్ చేస్తున్నారు.. వంటి WhatsApp స్టేటస్ సమాచారాన్ని కూడా ప్రదర్శిస్తుంది. వినియోగదారు గోప్యతను గౌరవించడానికి WhatsApp వినియోగదారులు వారి చివరిసారి చూసినటువంటి ఆన్‌లైన్ స్టేటస్ వంటి




వాటిని దాచడానికి ఈ ఫీచర్ ను ఉపయోగించవచ్చు.

వాట్సాప్ వినియోగదారులు తమ ప్రైవసీని రక్షించడానికి లేదా ఏదైనా ఇతర ఫీచర్ కోసం వారి ఆన్‌లైన్ స్టేటస్ ను ఇతరుల నుండి దాచవచ్చు. WhatsAppలో ఆన్‌లైన్ స్టేటస్‌ను ఎలా దాచాలనే దశల వారీగా తెలుసుకుందాం.

వాట్సాప్‌ని తెరిచి, రైట్ సైడ్ కార్నర్ లో మూడు చుక్కలపై క్లిక్ చేయాలి

కనిపించే మెను నుంచి సెట్టింగ్స్ ఆప్షన్ ను ఎంచుకోవాలి

ప్రైవసీ నొక్కి ఆన్ లైన్ ఆప్షన్ పై క్లిక్ చేయాలి

ఇక్కడ Who can see my last seen, choose from Everyone, My contacts, My contacts except..., or Nobody% అని ఆప్షన్లు కనిపిస్తాయి.

వీటిలో మీరు ఎంచుకున్న ఆప్షన్ ప్రకారం.. మీ ఆన్ లైన్ స్టేటస్ ఉంటుంది.. ఉదాహరణకు Nobody అనే ఆప్షన్ ను ఎంచుకుంటే మీ ఆన్ లైన్ స్టేటస్ ఎవరికీ కనిపించదు.

దీంతోపాటు పెరుగుతున్న వినియోగ దారుల సంఖ్య ను దృష్టిలో ఉంచుకిన కంపెనీ యాప్, వెబ్ సైట్ రెండింటికీ సెక్యూరిటీ,ప్రైవసీ ఫీచర్లను పరిచయం చేసింది. వాట్సాప్ వినియోగదారులు వారి స్టేటస్ చిత్రాన్ని ఇతరునుంచి దాచవచ్చు. ఆన్ లైన్ స్టేటస్ ను కూడా దాచవచ్చు. చాట్ లను లాక్ చేయొచ్చు. ఎంపిక చేసిన కాంటాక్ట్, ఫ్రెండ్స్ కు మాత్రమే మీ ఆన్ లైన్ స్టేటస్ కనిపించేలా సెట్ చేయవచ్చు.

# అయోధ్యలోని సరయూ నదిలో కొట్టుకుపోయిన తెలంగాణ అమ్మాయి



ఉత్తర్ ప్రదేశ్ లోని అయోధ్యలో ఘోరం జరిగింది. తెలంగాణకు చెందిన యువతి సరయూ నదిలో గల్లంతైంది. వివరాల్లోకి వెళ్తే.. జనగామ జిల్లాకు చెందింన తాళ్లపల్లి నాగరాజు కుటుంబం జూలై 28, 2024 నాడు ఉత్తర్ ప్రదేశ్ లోని అయోధ్యకు వెళ్లారు. ఈ క్రమంలోనే జూలై 29 నాడు దైవ దర్శనం కోసం కుటుంబ సమేతంగా అందరూ సరయూ నదిలో స్నానాలు చేయడానికి వెళ్లారు.

అదే కుటుంబానికి చెందిన ఐదుగురు యువతులు నదిలో స్నానం చేస్తుండగా గల్లంతయ్యారు. స్థానికులు అప్రమత్తమై యువతులను కాపాడేందుకు నదిలోకి దూకారు.

అందులో నలుగురిని కాపాడగ తేజశ్రీని కనుగొనలేకపోయారు. నిన్నటి నుంచి రెస్క్యూ టీం తేజశ్రీ కోసం గాలిస్తుంది. తేజశ్రీ జనగామ పట్టణంలోని ఓ ప్రైవేట్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతుందని కుటుంబ సభ్యులు తెలిపారు. యువతి గల్లంతయ్యి 24 గంటలు కావస్తుండటంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురవుతున్నారు. ఘటనపై కేసు నమోదు చేసుకున్న ఉత్తర్ ప్రదేశ్ పోలీసులు యువతిని గాలిస్తున్నామని తెలిపారు.